అతనిలోని మనిషి

అమరశ్రీ

కళ్యాణీ!

ఏ అరమరికా

ఒకరికొకరి ఎదుట పరచుకున్నాం. ఆ బాహు బంధంతో, అందమైన, మన గుణాల కనుగుణమైన ఆ కృతిలో జీవన కలశాన్ని తయారు చేసుకున్నాం. ఆ కలశాన్ని, కలిసిన మనసులనుండి ఒలికిన అనురాగ సుధతో నింపుకున్నాం. దానిపై, అందరి ముందర సమానమైన హక్కు పొందే సమయం ఆసన్నమవుతుంది. నేను నీ సన్నిధికి వస్తున్నాను. ప్రణయదేవీ! నేటికి మూడవ రోజే. ఇక మూగతనము వర్జనీయము. సిద్ధంగా ఉంటావుగా!

నీ

సుధాకర్.

ఆమె ఒక ప్రక్కకు ఒత్తిగిల్లింది.

"నీ సుధాకర్!" తృప్తిని వ్యక్తంచేసే హాసం నిండిందామె అధరాలపై.

"నేటికి మూడవ రోజు! అంటే రేపే! రేపే వస్తున్నాడు సుధాకర్." ఆమె హృదయం ఆనందంతో నిండింది!

"సుధాకర్"

అనురాగాన్ని వర్షించే కనుదోయితో, దట్టమైన వంకీల జుట్టునుండి విడివడి, చిరుగాలి కదలికలలో, చూపరుల దృష్టిని ఆకర్షించే రెండు అల్లరి వెంట్రుకలతో ప్రకాశవంతంగా కనిపించే పచ్చని ఫాల తలంతో, అలాగే చూడాలనిపించే అందమైన ముఖం—ఆమె మనోనేత్రంలో నిల్చింది.

ఆరోజే తలంటి పోసుకుందేమో, గాలి విసురులో హుషారుగా కదిలే కురులు ఆమె నును లేత చెంపలపై తారాడుతూ గిలిగింతలు పెడుతున్నా యామెలోని ఊహా లకు ప్రతినిధుల్లా. రాత్రి పదకొండు గంటల వేళ, మెత్తని పరుపుపై ఉన్నా, ఆమెలో కదిలే మధురోహాలు, మంజుల భావాలు నిదురను నిర్లక్ష్యం చేస్తున్నాయి.

ఒకనాటి స్మృతి! మధురమైన స్మృతి ఆమె మనోపథంలో కదిలింది!

ఆనాడు, తన ప్రియనేస్తం పెండ్లికని పోయినప్పుడు అతను కనిపించాడు అనుకో కుండా! అతన్ని చూడగానే, మనోహరమైన అతని ఆకృతిని చూడగానే, అతనెవరో? అనే భావం తనలో తలెత్తింది ఎందుకో. తనలోని తహ తహలీరే అవకాశమా అన్నట్లు సావిత్రి అతనితో మాట్లాడుతూ ఉండడం చూసింది. తర్వాత సమయంచూసి సావిత్రిని అడిగింది.

"ఇందాక వివరితోనే మాట్లాడు తున్నావు?" అని.

'వరుసకు అన్నయ్య అవుతాడు. పేరు సుధాకర్'' అని పోబోయి తన వాలకంచూసి ఆగి, "ఏం, చాలదా, ఇంకా వివరాలేమైనా కావాలా?" అంది నవ్వుతూ.

సావిత్రి సంగతి తనకు బాగా తెలుసు. ఒట్టి అల్లరిపిల్ల. దానితో యేం మాట్లాడా లన్నా భయమే. అందుకని "వద్దులే" అంది తను.కాని అంతటితో వదలకుండా "ఊహూఁ! మాటలయితే అలా వచ్చాయిగానీ నీ ఆతృత చెప్పటం లేదూ. చెప్తా విను. ఆయన చాల ంచివాడు. మా కందరికీ. అంటే ఆయ ్లరిగిన వారందరికీ. మంచి మంచి కథలు ాస్తాడు. చక్కగ కవిత్వం చెప్తాడు. యింకా యగా కబుర్లు చెప్తాడు. హాయిగా వ్వుతాడు. చాలా!" అంది సావిత్రి.

దాని వాలకానికి తనకు నవ్వు వచ్చి చాలులే'' అంది. కాని, 'పత్రికలలో కథలు ాస్తూ, తన అభిమాన రచయితలైన ుధాకర్, మా సావిత్రి అన్న సుధాకర్‌గారూ కరేనా?' అనే అనుమానం బయల్దేరింది నలో. ఆ సాయంత్రం అడిగింది సావిత్రిని ళ్ళీ.

"సుధాకర్ అంటే పత్రికలలో కథలు ాసే ఆయనేనా?" అని.

"ఎవరైతే యేం?" అంది బెట్టుచేస్తూ ావిత్రి.

"ఊర్కేనే తెలుసుకుందామని—" అంది ను.

"ఊర్కేనే అంటే?".. సావిత్రి నిలవేత.

"ఎందుకో అతన్ని గూర్చి తెలుసుకోవా నిపించింది" అంది తను.

"ఎందుకో అంటే....?" అంది రెట్టిం ప కొంటెతనంతో సావిత్రి. ఇలాటివే నేవో మాటలతో తనను తికమకలుపెట్టి, ంతటితో ఆగక, సాయంత్రం మా అన్న య్యతో చెప్తాను. ఎందుకో మా కళ్యాణి మ్మల్నిగూర్చి రెండు సార్లడిగిందని" ంటూ పోయిన సావిత్రి మళ్ళీ ఉదయమే యారయింది.

'కళ్యాణీ భలే సంతోషకరమైన వార్త బుతా'నంటూ.

"ఏమిటి?" అంటే,

"మా అన్నయ్య యేమడిగారో తెలుసా?" ంది.

"ఏమడిగారేమిటి?" అంది తను కుతూ లంగా.

చెప్తా నేమిటి?" అందా పెంకిపిల్ల.

"చెప్పకు. అసలు నేను చెప్పమని అడిగానా? నువ్వే కల్పించుకుని, లేనిపోనివి వూహించుకుని, కొంటె చేష్టలతో నన్నేడిపిస్తున్నానని సంతోషించు" అంది తను కాస్త కోపంగా. అదేం తీసిపోయిందా.

"నా దగ్గరా నీ నంగనాచి కబుర్లు. నేను కల్పించుకుంటున్నానేం? తమరుకాదు కాబోలు, ఆయన్ను తినేసేట్టు చూడ్డం, దొంగ చాటుగా నన్ను పిల్చి, సావీ అత నెవరే?' అని అడగటం! ఎందుకో యివన్నీ?" అంది.

అవును. సావిత్రి అన్నది నిజమే! ఎందుకు ఏమని చెప్పను?

"ఎందుకంటే...ఎందుకంటే...వూర్కేనే" అంది తను ఆఖరికి.

"ఊర్కేనేనా. అహాఁ. అయితే నే వస్తా" అంది బెట్టుగా పోబోతూ.

నిజంగా పోతుందేమోనని "ఇదిగో సావీ. ఆయనేదో అన్నాడంటివే, చెప్పవేం?" అంది తను.

"వద్దన్నావుగా?"

"వేళాకోళానికయినా హద్దూ పద్దూ ఉండాలి" అంది తను నిష్ఠూరంగా, నిస్సహాయంగా.

"మరి నా దగ్గర బెట్టు చేస్తే యెలా? బుద్ధిగా చెప్పేది విను. కావలసింది అడుగు" అని గొంతు సవరించుకుని, "నన్ను నీలాగే దగ్గరికి పిల్చి, చెల్లాయ్! ఆవిడెవరు?"అన్నారు అంది సావిత్రి.

ఎందుకో ఆ మాట తనలో నూతనమైన ఆనందాన్ని కల్గించింది!!

పెళ్ళిఅయి పోబోయేముందు, తన దగ్గరికి వచ్చి, హఠాత్తుగ అడిగింది సావిత్రి.

"అన్నయ్యని నువ్వు ప్రేమిస్తున్నావా?" అని.

దాని కేమని జవాబు చెప్పాలో నాకు తోచలేదు. అంత అవకాశమివ్వకుండానే "అన్నయ్య నిన్ను ప్రేమిస్తున్నారు. మీ యిద్దరిదీ అపురూపమైన జంట అని నా ఉద్దేశ్యం. నువ్వు కావాలనుకున్నప్పుడు కార్డు వ్రాయి" అని అడ్రసు యిచ్చింది."

ఆతర్వాత కొద్దిరోజులకే సుధాకర్ని ప్రేమిస్తున్నాననే నిర్ణయానికి వచ్చింది తాను. ప్రతిసారీ పుస్తకం చేతికి వచ్చినప్పుడల్లా సుధాకర్ వ్రాసిన కథ, ఉండే పేజీ కోసం ఆత్రంగా వెతికేవి తన కళ్ళు. ఆయన రచనలపట్ల తను వ్యక్తంచేసే అభిమానాన్ని, ఆసక్తిని గమనించి తన స్నేహితురాండ్రనే ఆరాధించటం లేదు కదా? అలా అయితే యీ యేకాంతసేవలెందుకూ? ఏకంగా స్నేహం కలుపుకుని అతని కాంతవు కారాదూ" అని. ఆనాడు తనలో ఆమాట లేవిధంగానూ ప్రభావం చూపలేదెందుకనో. కాని ఆయన్ని చూచిన తర్వాత ఆ మాట లెంతో మధురంగా అనిపిస్తున్నాయి తనకు. తనే మొదట ఉత్తరం వ్రాసింది. కేవలం ఆయన కథలంటే యిష్టపడే ఒక అభిమానిగా. తను ఆశించినట్లుగానే అతన్నించి రిప్లై వచ్చింది. ఆనాటినించి తమ మధ్య నిరాటంకంగా సాగిన ప్రణయం నానాటికీ వృద్ధి అయి, యీనాటికి పూర్ణంగా సిద్ధించింది. ఒక నాటి తన కలలు ఫలించాయి. వూహాలు వాస్తవం కానున్నాయి. 'సుధాకర్! ఎంత అందమైనవారు! ఎంత గంభీరులు!! ఎంత చిలిపివారు!!!' ఎందుకో ఒక్కసారి సుధాకర్ వ్రాసిన ఉత్తరాలన్నీ చదివాలనిపించిందామెకు. అప్పుడే లేచి పెట్టెలో భద్రంగా దాచిన ఉత్తరాల కట్టనుతీసి ముందేసుకుంది!

"మీరు కోరకపోయినా జవాబు వ్రాయటం నా ధర్మం. లేకపోతే ఋణగ్రస్తుణ్ణై పోతానేమో! మీవంటి అభిమానుల ఉత్తరాలెంత సంతోషాన్నిస్తాయో చెప్పలేను. మరి మీరు చెప్పమన్నట్లుగానే ధన్యవాదాలుచెప్తాను నా కలంతో! కృతజ్ఞతగా యీ లెటరు వ్రాయమంది. కలంతో ఎలా మాట్లాడ గల్గుతున్నానా! అని ఆశ్చర్యపోకండి. నా భావాలను బాగా అర్థం చేసుకుని నేనూహించిన దానికంటె అందంగా రూపొందిస్తుంది నా కలం! అందుకే మా కిద్దరికీ పరస్పరం ఒక భాష ఉంది. ఎందుకో యిప్పుడు హుషారుగా కదులుతుంది! అయినా, వారించి ఇంతటితో ఆపుతున్నాను.

అనురాగంతో
సుధాకర్.

కళ్యాణిగారూ,

నాకొక చిలిపి చెల్లాయివుంది. సావిత్రి అని. ఆ అమ్మాయి పదిరోజుల క్రితం నా దగ్గరికి వచ్చింది "అన్నయ్యా, భలే సంతోషకరమైన వార్త తెచ్చాను నీ కోసం" అంటూ. "ఏమిటని?" అడిగితే, ఒక అడ్రసుయిచ్చి "ఈ అమ్మాయిపేరు కళ్యాణి. నా స్నేహితురాలు. మీ రచనలన్నా, మీరన్నా భలే యిష్టమట! మొన్న మన రాముడూ అన్నయ్య పెళ్ళిలో నువ్వూ చూసే ఉంటావు. పచ్చగా, ప్రత్యేకంగా, చుక్కలో చంద్రునిలా, తిరిగే

మన ప్రధాని
మాట వినండి
సోమవారం
ఒకపూట
భోజనం
మానండి!
భోజనం బదులు...
ఎంబ్రోసియా
ఆరోగ్యకర/రుచికరమైన...
బలకరమైన మధురపానీయం

హెచ్చరిక నోటీసు

Asha

కొందరు అవినీతిపరులగు వ్యాపారులు కొన్ని కృత్రిమ వస్తువులను ఆషా కుంకుం అని విక్రయించుచున్నట్లు మా గమనికకు తీసుకొనిరాబడినది.

ఆషా ప్రొడెక్ట్సు తయారుచేయువారు, తమ ట్రేడ్ మార్కును దుర్వినియోగము చేసిన లేక కృత్రిమ వస్తువులను అసలు ఆషా కుంకుం అని విక్రయించినవారిపై తీవ్ర చర్య తీసుకొనుటకు వెనుకదీయరని యిందుమూలముగా హెచ్చరించడమైనది.

వ్యాపారులు, మా సామగ్రులను ఉపయోగించువారు, సిసలైన వ్యాపారుల వద్దనే కొన కోరుచున్నాము.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
జె. ఎల్. మారిసన్, సన్ &
జోన్స్ ఇండియా ప్రై॥ లి॥.
మద్రాసు.

తీసుకుంది. మీతో స్నేహం చేయాలని ఉందట. బహుశా రెండు మూడు రోజుల్లో ఆమెదగ్గర్నించి కార్డు రావచ్చు" అని చెప్పింది. ఆమె చెప్పినట్లే కల్యాణి పేరుతో కార్డు రానే వచ్చింది. మా చెల్లాయి చెప్పిన కల్యాణి, మీరూ ఒకరే అయి ఉంటారని పించింది నా కెందుకో! ఇప్పుడు తెలిసింది గదూ, మీ అడ్రసు ఎలా తెలిసిందో! పోతే సంబోధన. మీ యిష్టం ఎలాగైనా నాకు సంతోషమే! అనురాగంతో

సుధాకర్.

కల్యాణిగారూ,

ఏమైనా మీరు మా సావిత్రిని అంతగా సెవ పెట్టడం నేను మిన్నకుండలేని విషయం. ఎందుకంటే, మా సావిత్రి మీ రన్నట్లు అల్లరి అమ్మాయి మాత్రమేకాదు. అందమైన ఆంతర్యం గలది. చిన్ననాటినుంచీ నా గుణగణాలూ, నాలోని విలువల్ని తెలుసుకోగల్గిన వారిలో మొదటిది మా సావిత్రే. పైగా నేనంటే ఎనలేని అభిమానం. గౌరవం. అందుకని మీబోటి వాళ్లముందు నన్ను గురించి కొంచెం గొప్పగా చెప్పడంలో అతిశయోక్తి లేదేమో! ఆమె చిలిపిగానైనా, కొంటెగానైనా ఏమి చెప్పినా, ఏమి చేసినా అర్థరహితంగా చేయదనే నా అభిప్రాయం. అయినా మా సావిత్రిపై మీకు కోపం లేదని వ్రాశారు గాబట్టి సరిపోయింది. లేకుంటే, మీమీద నా కెంత కోపం వచ్చేసేదో! అనురాగంతో

సుధాకర్.

కల్యాణిగార్కి,

అభిమానం అడిగితే వచ్చేదికాదు. కేవలం యిచ్చిపుచ్చుకునేది. మీరెంత అభిమానం నా కిస్తారో అంత అభిమానాన్ని మీకిస్తాను నేను. ఇకపోతే నా కథలు, పాత్రల చిత్రణను గురించి అడిగారు. మీరన్నది నిజమే. కాని, నేను వ్రాసేది నిజమేనని నా నమ్మకం. ఏమైనా పుస్తకాల్లో కనిపించేంత, పూహాగానాల్లో అనిపించేంత సులభమైంది, అందమైందికాదు జీవితం. కష్టసుఖాలు అంత సులభసాధ్యాలు కావు. ఒకసారి జీవితంలో కష్టం సంభవించిందంటే, జీవిత భాగంలో ఆ కష్టం తాలూకు కష్టం అనుభవించాల్సి ఉంటుంది. అంతే. దానితర్వాత ఎన్ని సుఖాలు కల్గినా ఆ కష్టంతో నష్టపడగా మిగిలిన మనిషే ఆ సుఖ ఫలితాన్ని అనుభవించగలడుగాని అప్పటికే జరిగిపోయిన నష్టాన్ని పూర్తి చేయలేడు. కేవలం ఒక చక్కని పూహ, తీయని కల మాత్రమేకాదు జీవితం. ప్రతి పాత్రను నేనై దానిలో జీవించి, ఆ అనుభూతిని పొందుతూ వ్రాస్తాను నేను. ఊహాపరంగా గాకుండా వాస్తవ సంఘటనలు ఎదురై అనుభవానికి వచ్చినప్పుడే వ్యక్తిగాని, రచయితగాని నిజంగా వర్ణించగలడు. అక్కడే వాస్తవ కంపనలోని విలువ తెలుస్తుంది. నేనే ఎన్నో మాంత్రికుల కథలు, ప్రణయ గాథలు వ్రాశాను. ఎందరినో పాములచేత, పులులచేత కరిపించాను. విషము త్రాగించాను. మరణాసన్నభంగా బ్రతికించాను. కాని నేనొక తలుపే కరువబడిననాడు తెలిసింది నా పూహ లెంత వాస్తవదూరాలో పేలవమైనవో! అందుకే సాధ్యమైనంతవరకు, అవెంత కఠినాలైనా, చేదుగావున్నా వాస్తవానికి దగ్గరగా వ్రాయాలనేది నా నిర్ణయం.

అనురాగంతో

సుధాకర్.

కల్యాణిగారూ,

"ప్రేమ!" ఎంత అందమైన మాట! ఎంత ముఖ్యమైనది!! ఎంత అపాయమైనది!!! ప్రేమంటే కేవలం ఒక భావం. సుషుప్తిలాంటి ప్రశాంత స్థితిలో అన్ని బలహీనతలకూ, బంధాలకూ అతీతమైన అవస్థలో, మనసు నిశ్చల నిర్మల సమాధిలో శివమైన ప్రాంగణాలలో నిరావేశంగా విహరించే వేళలో, ఎక్కణ్ణో హృదయాంతరాళంలో కదిలే, ఏర్పడే అనుభూతియే నిజమైన ప్రేమ స్వరూపం.

క్షణికమైన ఆకర్షణలూ, నిత్యమూ సంఘటితమయే నిస్పృహలూ, భంగపాటూ అవమానాలకు అతీతమైన, సర్వత్రా మారులేని రూపంతో ఉండే నిర్మల భావమిది.

ఆ ప్రేమలో ఆకర్షణ ఉంది— ఎన్నటికీ తరగనిది. మమత ఉంది— ఏనాటికీ మాసిపోనిది. అన్నిటికీమించిన పాళ్లలో త్యాగముంది—పరిస్థితుల తీవ్రతకు జడియనిది, సడలనిది. నిరాడంబరమైన ఆ భావం మరుగున సరాగం విరాగం సమపాళ్లలో ఉంటాయి. ఆనందం విషాదరూపంలో నిక్షిప్తమై ఉంటుంది. ఇదే నా దృష్టిలో ప్రేమ స్వరూపం. అనురాగంతో

సుధాకర్.

ఏమన్నారూ! 'మీరు నన్ను ప్రేమించగలరా?' అనా. దీనికి జవాబు చెప్పే ముం

క విషయం స్పష్టంగా చెప్పాలి.

నిత్యవాస్తవ జీవితానికి, మృదులమయి ప్రేమకూ చాలా దూరం. నిత్య వాస్తవ, నిష్ఠురమైన జీవితం, జీవితావసరాలూ వేరు. నిరామయము, ప్రతిఫలాపేక్ష రహితమూ అయిన ఆ భావం వేరు.

వినిర్మలత, పవిత్రత, నిస్వార్థత, త్యాగశీలత, అంతులేని ఆప్యాయత లజ్యాలు కాగా అద్భుతమైన తేజంతో వెలిగే ఆ అనురాగ జ్యోతిని దరిసే అర్హత మానవులకు లేదేమో. ఒకవేళ ఆకర్షణా దుస్సాహసంతో దాన్ని సమీపించినా, ఎన్నో బలహీనతలూ, స్వార్థాలూ, అవివేక ఆవేశ కావేషాలూ, ఆత్మవంచనలూ, కల్పితానందాలుతో కృత్రిమాకర్షణులతో పరివేష్టితుడై మానవుడు, సుందర వికృత రూప భేదమెరుగని మానవుడు ఆ జ్యోతిలో లీనం కాలేడు. అందుకే ఆ అనురాగ జ్యోతికి దూరంగా నిలిచి, ఆ కాంతి కదలికలలో నిలవిని తిలకిస్తూ ఉందాం మనం. ఏమంటారు?

అనురాగంతో
సుధాకర్.

కళ్యాణిగారూ,

అనురాగానికీ, జీవితానికి పొత్తు లేదనికాదే కాదు నా అభిప్రాయం. మనుగడకు చుక్కాని వంటిది మనసు. ఎందమాందమలయానిల వీచికలు ఆశాపథాల వెంట నడిపించవచ్చు మనుగడ నావను. సుడిగాలులు విజృంభించి, బ్రతుకు బాటనే కల్లోలంచేసి అఘాతాలలో పడద్రోయవచ్చు. కాని ఆ అఘాతాలను సుడిగుండాలను సైతం తరించగల అసాధారణ శక్తిని కల్గించగలదు మమతారజ్జువు. అదెక్కడా, ఏ ప్రశాంత తీరానికో, మనుగడ ఓడను బలంగా బంధించి వేస్తుంది. మమతే—ఒకవిధంగా మనుగడకు మూలం. ఆశాదూపాలతో, నమ్మకం, త్యాగం మానవాళిని తనతో బంధించి వేస్తుంది అది ప్రేమ, ద్వేషం, వివిధ రూపాలలో మనిషిని నడిపిస్తుంది.

రాగబంధం మధురమైనదే. అది అందర్నీ బంధిస్తుంది. కాని యింకా ఎన్నో ఉన్నాయి. జీవితంలో, నీవు గమనించలేదా? 'అనురాగంతో' అని వ్రాస్తున్నాను. అంటే నాలోని అనురాగం మీకూ పంచుతున్నాను. కాని నువ్వు నానించి కోరే అనురాగం ఆ రకమైన అనురాగంకాదు. ఏవేవో ఆశలతో కోర్కెలతో కూడినది కావచ్చు.

ఆశలూ, ఆశయాలూ లేని మానవునికి, నిస్పృహలూ, పరాజయాలూ భంగపాట్లు ఉండవు. నాపై నా రచనలపై మీకు కల్గిన అభిమానం చాలదా! అంతకంటె ఎక్కువ అనుబంధం ఉండకపోతే ఏం?

అనురాగంతో
సుధాకర్.

కల్యాణిగార్కి,

మీరన్నట్లు నేను ప్రజ్ఞానిధినికాను. అతి సామాన్యమైన మానవుణ్ణి. నాలోను అనురాగం ఉంది. ఈ సువిశాల సృష్టిలోని ప్రత్యణువు నన్నాకర్షిస్తుంది. నాకూ వయో సహజమైన పులకింతలు, అనుభూతులు ఉన్నాయి. కాని ప్రకృతి ఆదేశానుసారం కొందరు కొన్ని సుఖాలకు దూరం కావాలి. అందరూ అన్నీ పొందాలని ఎక్కడుంది.

మీరెన్నో వూహించవచ్చు. ఇంకా మధురంగా మీ భావనా శక్తి మేరకు వూహించండి. కాని, సంగుర్ణా పూరితమూ, అతి నిష్ఠురమూ ఐన జీవితంతో ముడివేయ జూడకుండా, వూహాల్ని. ఉత్తరాల ద్వారా మన మధ్య చిగురించిన అభిమానం కేవల ఉత్తరాల రూపమైన అభిమానంగానే పరిమితం కానీండి. కల్యాణిగారూ, లోకం విచిత్రమైంది. జన్మించిన ప్రతి జీవి మధ్య ఏదో విధమైన రాగబంధం కల్పిస్తుంది. ఆ బంధంతేనిదే మనగడ దుర్భరమనేంత గాఢంగా. కాని, ఆ అనుబంధం సఫలతనొందలేన్నవే ప్రతిబంధలనేకం. నా

'మనమధ్య ప్రేమ ఎందుకుండరాదూ?' అని కదూ అడిగారు. మానవాళి మధ్య మమతలు పంచి, మంచినిపెంచి, ఈర్ష్యా ద్వేష వ్యసనాలకతీతమైన, పవిత్రమైన అనురాగ మేదో దానినే మన మధ్య యేర్పరచుకున్నా మిప్పుడు. ఈ అనురాగానికి తనువుల సామీప్యంతోగాని, కన్నుల కలయికలతోగాని నిమిత్తంలేదు. పైగా దూరం అపారమైన కొలదీ అది అపరిమితంగా వృద్ధి చెందుతుంది. లంతకంటె మించిన అనుబంధ మేదీ పెంచుకోవద్దని ప్రార్థిస్తున్నాను మిమ్మల్ని.

అనురాగంతో
సుధాకర్

కల్యాణీ,

నిజంగా నా జవాబు మీకు బాధ కల్గించిందా? పోనీలే, లనుభవమైన బాధ పరిమాణం తెలుస్తుంది. కానున్న అనుభవాలేమిటో ఎవర్నెంత తీవ్రంగా బాధిస్తాయో ఎవరికీ తెలియదు. కాని కొన్ని కొన్ని వూహించవచ్చు. అందుచేతనే నేనంత ఖచ్చితంగా వ్రాయాల్సి వచ్చింది. నీకు బాధ కల్గించాలనే ఉద్దేశ్యంతో మాత్రంకాదు.

పోనీ, నీవే కోరితే, నేనేదయినాయిస్తాను అనేకంటె నీ ఆనందంకోసం నేనేమయినా చేస్తాను అని చెప్పగలను. ఇవి నా హృదయంలోంచి వచ్చే మాటలు. నాకూ ఒక మోహన రూపాన్ని ఆరాధించాలనే ఉంది. ఒకనాడు నా హృదయంలో కదలిన భావాలు కారణాంతరాలవల్ల యీమధ్య మరుగుపడినాయి. ఆ భావాలు ఎవరికో వెల్లడించ



రిజిష్టరు.నెం 2174 ✦ స్థాపితము.1936.
అసలు బంగారు రేకు కవరింగు చేయబడిన
శ్రీ స్వదేశి ఆభరణములు
అందమునకు ✦ గ్యారంటీకి మాప్రత్యేకత

కేటలాగు ఉచితం.
శ్రీ స్వదేశి గోల్డు కవరింగు వర్క్సు
H.O. చిలకలపూడి.P.O. ✦ కృష్ణాజిల్లా.

సాధ్యంకానిది
ఏదీలేదు

ఇందుకు బహుమతి
న్యూట్రీన్ స్వీట్లు
అయినపుడు అది
మరింత ఆనందకరం

Nutrine

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ
(ప్రైవేట్) లిమిటెడ్
చిత్తూరు. (ఆం. ప్ర.)

EP.NC.7

అతనిలోని మనిషి

లనే తహతహ యింకా తీరలేదు. ఆ అవకాశం మీా రిస్తానంటే కాదనగలనా? మీారన్నట్టు బండబారిన నా హృదయంలో ఏమారు మూలో నిక్షిప్తమై ఉన్న భావాలను నన్ను కోరే, నాకు కావలసిన వారికి నివేదించి నా హృదయరీతి నెరిగించే అవకాశ మిస్తానంటే కాదనేంత గట్టి హృదయం కాదు నాది.

సంబోధన చూశారా! ఎందుకో 'కల్యాణి' అని వ్రాసి ఒక వాక్యం మొదలు పెట్టిన తరువాత చూసుకున్నాను. అరే! "గారు" పెట్టనుమరచానే! అనిపించినా ఎందుకో అలాగే ఉండించాలనిపించింది. ఇక నానుంచి మీాకు కావలసిన చనువేదో తీసుకునేందుకు వెనుకాడరుగా! మీ

సుధాకర్

కల్యాణీ,

ప్రేమ తత్వ మేమిటో ముందే చెప్పాను. ఇప్పుడు నేను నిన్నెలా ప్రేమించినా, కొన్నినాళ్ళకది విడదీయలేనంతగా నీతో నన్ను బంధించివేస్తుంది. మొన్న మొన్నటివరకూ సారవిహీనంగా, లక్ష్యరహితంగా సాగే నా బ్రతుకులో వసంతంలా ప్రవేశించావు నీవు. నా కొక నూతన శాంతివి, నవ్యానందాన్ని యివ్వగల మనోహరమూర్తివి నీవు. నీలో నన్ను కదిలించి ఉత్తేజ పరచగల అపూర్వ శక్తి ఉంది. నిన్ను గూర్చిన భావనా లేశం ఎంతో బరువైన విషాదాలోచనల్ని కూడా దూరం చేయగలదు. ఇవన్నీ ఆవేశంలో, యేదో ఆకర్షణకు లోనై చెప్పే మాటలనుకోకు. నా ఆత్మస్పందనలోని భావి జీవన రూపమే నీవు. మన రెండు ఆత్మల కలయికకు పవిత్రబంధమైన, నిశ్చలానంద పూరితమైన, అనురాగాలతో మన హృదయాలను పెనవేయగలదైన దేశ కాల పరిస్థితులకు తన స్థిరత్వాన్ని కోల్పోనిదైన, మార్పులేని అనురాగ రూపమే నన్ను నీతో బంధించింది.

ఏం కల్యాణీ, యిప్పుడు తెలిసిందా నా ప్రేమ స్వరూపం. నా హృదయరీతి. ఇంకాయేమైనా సందేహాలు మిగిలి ఉంటె అడుగు చెప్తాను. నీ

సుధాకర్

కల్యాణీ,

ఎందుకో యీా 'కల్యాణి' అనే సంబోధన అంతగా బాగాలేదనిపిస్తుంది. గౌరవంగా 'కల్యాణిగారూ' అన్నాను. అంత మర్యాద నాకు వద్దన్నావు. స్వతంత్రించి "కల్యాణీ" అన్నాను. మౌనంగా ఉన్నావు. నీ విచ్చిన చనువుకు, యింకాస్త జత కలపాలనీ, నన్ను రమ్మన్న దానికంటె యింకా నీకు దగ్గరగా రావాలనీ, నీదైన నా హృదయం తొందర చేస్తుంది. అందుకే, ప్రేయసీ, ప్రియతమా, ప్రణయదేవీ, నా హృదయరాణీ! అని యింకా, యింకా యేవేవో కమ్మని పదాలు జత గలిపి సంబోధించాలని ఉంది. ఏమంటావ్ నీవు. నీ

సుధాకర్

ప్రియమైన కల్యాణి,

ఏమంటున్నావ్! నేను దుస్సాహసినా. నిజమే. నేను సాహసినే. కాని నీవు చేసిన సాహసిని. పరుగులుతీసి పారి పోజూచేసను వాన్ని దరిజేర్చుకోగోరిన వారికావ్యాపర సాహస ముండాలి మరి! ఏమిటో, అపురూపమైన అంత అందాన్ని మనపూజతో ఆరాధించేందుకు హృదయం వేగిరపడుతుంది కలలరాణీ! కనీసం కలలోనైనా సాక్షాత్కరిస్తే..... నీ

సుధాకర్.

కల్యాణీ!

ఇప్పటివరకూ నే నాలోచించేది. ఆకాశంలోని అనంతాన్ని, అనంతంలోగల శూన్యాన్ని, ఏకాంతంలోగల అంతాన్ని, నిశిధిలోగల నిరాశలను గూర్చి మాత్రమే. నీ మూర్తి వచ్చి నా ముందు నిలబడి 'ఏమిటంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?' అని అడిగి నట్టైంది.

'ఆ, ఏమీాలేదు. ఏమిటీ జీవితం? ఎందుకు...'

'...జీవించాలి. ఇలా జీవించి జీవించి ఎంతకాలం జీవించాలి? ఏమి చేయాలి? ఆఖరికి ఏమి కావాలి? ఇదేగా నీ ఆలోచనల సరళి' అంది కాస్త కోపంగా.

అవునన్నట్టు తలూపాను నేను. "ఛీ, ఛీ, 'ఏమిటీ పాడు ఆలోచనలు! అంతెందుకు అర్థరహితంగా ఏవేవో, ఎప్పటివో ఆలోచిస్తూ లేనిపోని బాధలు కొని తెచ్చుకోవడం. ఇవి తప్పనిసరిగా ఆలోచించ వలసినవారు వేరే ఉన్నారు. లేనువ్వు. ఇక్కడ్నించిలే వెళ్తాను." అన్నావు కన్నుల్లో అవమానం వ్యక్తమవుతూంటే. 'ఎందుకూ, ఎక్కడికీ' అంటూ లేచాను. 'ఇలారా! యీా అద్దం ముందు నిలుచో!! చూడు! ఎంత లేత వయసో. ఒకచోట నిలువక ఆ కన్నులలా కదులుతుంటే, ఎంత సహజంగా ఉందో చూడు. ఏవేవో చూడాలనీ, ఎన్నో

కలలు గనాలని నాటి తహ తహల్ని అణచి, ఎందు కలా విశ్వాలంగా యేమీ లేని శూన్యంలో నిలపాలనుకుంటావు?

"మరి నేనేమి చేయాలి?' అన్నాను.

'కనులలోని ఆశల రూపాల్ని, వెన్నెల వెలుగుల్ని విశదం చెయ్! హృదయ స్పందనలో గల చైతన్యాన్ని చాటు. లేత గుండెలలో పొంగే ఆనంద ఝరీ వేగాన్నిగూర్చి నీకోసం వేచిన నాకూ, లోకానికి తెలుపు.' అంది నీ మూర్తి. నేను వద్దనక యేం జేస్తాను! పూవు విరిసింది. పరిమళం వెదజల్లకుండా ఉండగలదా?

నీ

సుధాకర్

ప్రియతమా కల్యాణీ,

ఏమిటి! నా నేనాలో చిలిపి యింకు పోస్తున్నానా!! ఇప్పటి వరకు యేమోకాని యికనుంచి పోస్తాను. ఏమన్నావు? నీవు బాలికవా! అమ్మమ్మా!! కానేకాదు. బాల్యప్రాయినికేమిటి! ఇంత కలవరముండట మేమిటి!! ఆక్షణంతోనే అనురాగాన్ని నీ చుట్టూ తిప్పించుకోగల సంపూర్ణ వికసిత సుందర సుమానివి! సుసుమా హృదయాన్ని తీయగా కాల్చివేయగల వలపు జ్వాలవు నీవు.

ఎందుకు కల్యాణీ, సన్నిహితత్వాన్ని వాంఛించి సువమధ్య స్త్రీ పురుషానురాగబంధానికి కారణమైన యీ దూరాన్ని పారద్రోలాలని చూస్తావు. దేనికయినా సమయం రావాలి. త్వరలోనే నీ దరికి రా ప్రయత్నిస్తాను.

ఆనాడు పెండ్లిలో నిన్ను చూశాను. కాని ఏమైనా నాకు కల్గిన అభిప్రాయం "ఒక అపురూపమైన సుందర రూపం" అని మాత్రమే. కాని యీనాడే ఆనాడయివుంటే చేసుకునేవాణ్ణో తెలుసా!

ఆమె కన్నులలో నా జీవన జ్యోతుల్ని చూస్తాను. సువర్ణకాంతులు వెదజల్లే ఆమె మేను చెంపల కెంపులలో నా జీవన మాధుర్యాన్ని నిక్షిప్తం చేస్తాను. విలాసంగా కదిలే పెదవుల సలలిత లాస్యంలో, నా జీవన వసంతంలో వికసించే సుమగంధాల్ని ఆఘ్రాణించగలను. ఆమె అడుగుల సవ్వడిలో నా ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని గుప్తపరుస్తాను. పద్మసంభవుని కళాసృష్టిలో, మనోహరాకృతిలో సంభవమై, వరువపు గరువాన వంపు సొంపులతో, అందంగా అమరిన అవయవసౌష్ఠవంతో, పసిమి మేలిమిఛాయతో మిసమిసలాడే ఆమె మృదుదేహంలో యౌవన సహజమైన కమ్మని కలలచే రూపొందిన సుఖానుభూతుల ఆనంద నిస్వనాల్ని వినగలను. ఇంకా యింకా ఎన్నెన్నో మధురోహలు కల్గుతాయి నీ మూర్తి నిమూస్తే. నా ఆశలను చిగురింపజేసి, నా మనసులో మల్లెలు వెదజల్లిన ప్రణయమూర్తివి నీవు. శాంతి సంతోషం, ఆశల భావనల్ని అనుభవంలోనికి తెచ్చిన ఆనందానివి నీవు. అందుకే నీ స్వాంతమయ్యాను నేను. ఆ భావం నా కెంత ఆనందాన్నిస్తుందనుకున్నావు!

నీ

సుధాకర్.

కల్యాణి,

"ఇప్పుడూ అభిమానులవద్దనించి ఉత్తరాలువస్తున్నయ్యా?" అని కదూ అడిగావు. రాకేం. ఎప్పటిమాదిరి వస్తూనే ఉన్నాయి. కాని వాటిలో క్రొత్తదనం ఉంది. కొన్ని వాక్యాలు వినిపించమంటావా?"

"శైలి లలితమే అయినా, ఉదాత్తభావాలతో, విషాద వాతావరణంలో ('విషాద ప్రియ' అని కూడ పేరు పెట్టాము మీ కలానికి.) సంచరించేవి మీ భావాలు. కాని యిప్పుడు చిలిపితనం పర్వులెత్తుతున్నాయి. మీ లేఖిని యువలోకాన్ని తీయని భావాల్లో పులకలెత్తిస్తుంది." ఇలాంటివే. ఏమిటంటావు కల్యాణీ దీనికి కారణం. నీవే చెప్పాలి. ఇంతకుముందు అన్నీ....ఉండుండు! పూర్వపు ఉత్తరాలు కొన్ని చూచి చెప్తాను.

"మీరు మనుగడ పరమార్థమేదో కనుగొన్నారా? జీవితంపై విసిగి వేసారినవిషాద వ్యక్తులే మీకు పరిచయస్తులా? లోకంలో దారిద్ర్యం, అశాంతి, అసంతృప్తి తప్ప యింకేమీ లేవనేనా మీ ఉద్దేశ్యం?" "పుట్టుక—మనుగడ—గిట్టుట" వీటివి అంత దగ్గరగా, వ్రాసినట్లే ఎందుకు చూస్తారు మీరు? అయినా మీరు చిత్రించే పేదల వేదనామయ గాథలూ, ఆకాశాన ఎంతో ఎత్తుకు ఎగరజూచే నవనాగరికతలోని బలహీనతకు 'నిదర్శనాలు.'' ఇలాంటివి. ఎందుకు యింతలోనే యింత అంతరం సంభవమైందో చెప్పు చూద్దాం!

నీ

సుధాకర్.

"ఎంతకాల మీ అంతులేని వింత అవస్థ అంటున్నావా! నన్ను నీ దగ్గరగా చూడాలా? అంత తొందరెందుకు అప్పుడే. నా కలల మాధుర్యంలో, నా భావనా సుషుప్తిలో ఒక సుందరతర కళాసరసిని నెలకొల్పుతున్నాను. దాన్ని నా జీవనానికి సరిపోయే అనురాగామృత జలంతో నింపుతున్నాను. ఆశాచిరుగాలి తరగాలచే జనించే ఆ సుధా తరంగాల పై అందమైన అపురూపమైన, నా జీవన కల్యాణి అనదగిన కలువ కన్నెను నెలకొల్పాను. అనరసి వాచే నిర్మితమైనదైనా, నా కనతి దూరంలోనే ఉన్నా అసమయంలో దానిని చేరవచ్చునా? అయినా నీవు త్వరపడుతున్నావు కాబట్టి ఆ రోజు కోసం ఎదురు చూస్తుంటాను.

చూశావా కల్యాణి! ఎక్కడో హృదయసీమలో యే మూలో కదిలిన నిన్ను చేరాలనే



అతనిలోని మనిషి

ఆలోచన నెలా పసిగట్టాడో, నన్ను చూసి శబ్దం లేకుండా నవ్వుతున్నాడు చంద మామ. మరి,ఎలానవ్వగల్గుతున్నాడో! ఎన్నేళ్ల నించో ఆ కలువనుగానీ, ఏ తారనుగానీ ఊరించడమే తప్ప దరిజేరి మురిపించి ఎరుగడు. తన ఓపిక, నిరీక్షణ అందరికీ ఎలా ఉంటుందనుకున్నాడో! నవ్వనీ.

సి

సుధాకర్

నా హృదయరాణి కల్యాణి,

హఠాత్తుగ మెలకువ వచ్చింది. ఏదో కల. మధురమైనదేలే. అయినా ఏదో వెలితి తోనే అంతమయింది. మనసును తీయని తలుపులు ముసిరాయి. ఒంటిగంట చూపు తుంది గడియారం. ఎక్కణ్ణించో సన్నని రాగం విన్పిస్తుంది. లోకమంతా నిద్ర పోతుంది. మరి నడిరేయి నిద్రను దూరం చేసుకొనడమేమిటి? అనుకుంటున్నావా? ఏమిటో మరి? నీ దగ్గరికి చేరాలనుకున్నాను అప్పటినించీ యిదే అశాంతి. నిద్రలో కూడా కలతే. కలవరమే. అయినా యిప్పుడు నీ దగ్గరికి రాలేనుగా. ఎలాగో ప్రయత్నిం చాలి నిద్రకు. తీయని అశాంతీ, నిద్రా రెండూ పోటీ పడ్డాయి నా కోసం. కమ్మని తలపులు ఒక మధురాకారంగా రూపొంది, నా హృదయంపై నాట్యం చేస్తున్నట్లు యింది. కనురెప్పలు మత్తుగా మూసుకు న్నాయి. మన సేదో గుస గుస లాడుతుంది, ఏదో నివేదిస్తుంది నీమూర్తితో.

"దూరానమున్న నీవు—
దరిజేరి కూర్మిమీద
వ్యధనొందు లేత హృదిని—
సుధ జిలుక జాలవేమి?
వినలేని దూరమందు—
కనలేని రూపు దాల్చి
సొనరైన వాలకమున—
కనిపింతు లెల్లవేళ.
ఎదలోన మధురభావ—
మృదుతల్ప మందు నీవు
సుఖమైన స్వప్నసీమ—
నిదురింపజాలవేల?
ఏకాంతమందు నాకు—
ఏకాంతి కానరాదు.
కనగోరి నీదురూపు—
కనుదోయి మూతపడదు
నీ మూర్తి కొరకు వెదకి—
నే నార్తి జిక్కినాను

మనలేను యీ విధాన—"
మనమందు శాంతిలేక."

ఈ గుస గుసలు నన్నుని నిద్రాదేవి వేసరి పారిపోతుంటే, కేకవేసి నా యీ బాధను నీతో చెప్పమన్నాను. బహుశా యీ సమయంలో నీవు నిద్రాదేవి ఒడిలోనే ఉండవచ్చు. ఏం, ఈ విషయం నీతో చెప్పిందా, కలల రూపంలోనైనా. ఎందుకో ఒక్కసారి, ఒక్కక్షణమైనా నిన్ను చూడాలని నా హృదయం తొందర చేస్తుంది. నవ్వుతున్నావా. నా హృదయ బేలత్వానికి. ఏం చేయను కల్యాణి! చల్లని గాలి వీచి తనువును సోకి హాయిని గొల్పినపుడు నీ తలపేదో మెదుల్తుందే. నీ తలపేదో మదిలో మెదిలినపుడు నా క్లిష్ట సమస్యలు సమసిపోయి నా హృదయం ఆనందోద్వేగంతో ఉరకలు వేస్తుంది. ఏమిటో యీ వింత! నీకేమైనా తెలిస్తే చెప్తావా ? సి

సుధాకర్

కల్యాణి,

త్వరలోనే వస్తాను. నీ యింటికే వస్తాను. కవాటాలుతెరచి ఉంచుతావుగదూ! మీ అన్నయ్య, కాదు నా క్లాస్‌మేట్, డియరెస్ట్ ఫ్రెండ్ నీకు తెలుసో తెలియదో ఆ విషయం. రవిని కలుసుకుంటాను. మన ప్రేమి చేస్తాడో తెలుసుకుంటాను. తర్వాత నిన్ను కలుస్తాను. అప్పుడే అన్ని విషయాలూ మాట్లాడుకుందాము.

చాలా పెద్ద ప్రశ్నే అడిగావే!" వివాహమంటే ఏమిటా?" ఎక్కువగా నాకు మాత్రమేం తెలుసు. నాకు తెలిసినదల్లా యుక్త వయస్కులయిన ఒక అమ్మాయిని అబ్బాయిని కలకాలం బంధించే జీవిత బంధం. జీవితానికి శోభను, సంపూర్ణతను కూర్చే ఆనందం. నీతిని భద్రంచేసి మోహాన్ని పునీతంచేసే ఏకైక తపో ఆరంభం. అతి సుందరంగా అలంకరించబడిన వివాహ వేదికపై మంగళ వాద్యాలు మ్రోగుతుంటే సుమంగళివికాగా మనం పెళ్లికి సంతానమవుతాం.

ఆరోజు నేను నీదగ్గరకు వస్తాను. నీవూ నా దగ్గరకు—చాల దగ్గరకు వస్తావు. దూరాన్ని విరహంపాలుజేసి. ఏవేవో తెస్తావు, సిగ్గు బిడియాలమధ్య సతమతమవుతూనే అన్నీ నా కిస్తావు. నేను మైమరిస్తే నువ్వు మురుస్తావు. ఆనందోద్వేగంతో నేను ప్రణయాల కబుర్లు చెప్తుంటే నువ్వు ఊకొడతావు హృదయంలో. నిత్యము తెల్లని నవ్వులతో మల్లెలు పూయిస్తూ నా కనుల ముందర సంచరిస్తావు. అహర్నిశలూ, జీవితాంతం నీ చల్లని నీడలోవిశ్రమించి లోకాన్నే విస్మరిస్తాను నేను. 'అమ్మో' వూహించేకొద్దీ హృదయం తేలికైపోతూంది. అలాగే ఆకాశంపై విహరించనిస్తే ఎలా నాకు? చిక్కవేమో? ఇక ఉంటాను. నీకలవరం దూరమవుతుందిలే. ఏమంటావ్. అనమంటావ్.లేదంటే నవ్వుకుంటూ ఉంటావ్.. టా. టా. అన్నట్టు మరచాను. మీ అన్నయ్యన్న డా. రవి ఎమ్. బి. బి. ఎస్. ప్రాక్టీసు ఎలా ఉందో తెలుపుతావుగా! సుధాకర్.

*　　　*　　　*

అన్నీ చదివి తృప్తిగా నిట్టూర్చింది కల్యాణి. ఒక గంభీరమూర్తి, మధురస్ఫూర్తి తన ప్రియుడు! ఇలా యీ ఉత్తరాలు చదవటమెన్నోసారో! ఇన్నాళ్లూ ఎంతోదూరాన ఉండి తనను గారడి చేసిన సుధాకర్ మధురాకారం తనకు ఎంతో దగ్గరవుతుంది. అసలు దూరమే మిగలనంతగా దగ్గరగా వస్తుందనే భావం ఆమెను తెలియని సంతోషంలో తేలేట్లు చేసింది. గది గోడలపై ఎన్నో చిత్రాలు విరహోద్వేగంతో పెనవేసుకున్న ప్రణయ జీవుల అనురాగాల ఆలింగనాలు ఆమె ఆశాపూరిత నేత్రాలను నిలువరించాయి! రాబోయే అవకాశంలోనికి జారుతున్నాయి ఆమెలోని ఆశ లేవో. యేవేవో తీయని వూహాలు హాయిగా జోకొడుతుంటే మెత్తని స్పర్శలతో నిద్రలోనికి జారి కల్యాణి.

*　　　*　　　*

అనుకున్న ఆతృతతో ఎదురుచూచే ఆ క్షణం రానే వచ్చింది. సుధాకర్ వచ్చాడు. వేరే ఎవరో నూతన వ్యక్తి ఉన్నాడతని ప్రక్కన. ఆనాడు పెండ్లిలోనూ ఆయిద్దరీ ఒకచోట ఉండగా చూచింది. ఇద్దరికీ అంత విడరాని స్నేహమేమో అనుకుంది.

"అప్పుడూ యిప్పుడూ అదే చూపు. అదే తన పాలిట సమ్మోహనాస్త్రమైంది. అతని సౌందర్యం అపురూపం" అనుకుంది రెండవసారి. "వెంబడే వెంబడేఉన్న ఆ యిద్దరికీ ఎంత అంతరం" అనుకుంది కల్యాణి.

ఆరోజా సాయంత్రం కల్యాణి తన అన్న రమేష్‌తో మాట్లాడి వస్తుంటే సుధాకర్‌తో ఉన్న ఆ రెండో ఆయన ఎదురయ్యాడు. ఆమెవైపే చనువుగా చూస్తూ. అతని వాలకం ఆమెకు అసహ్యమనిపించి, అతన్ని తప్పుకుని ముందు కడుగు వేసింది.

"కల్యాణి" పిలిచాడతను!

ఆమె ఆగింది. లీలగా విలాసంగా కదిలే నల్లని పొడవైన జడ నర్తించడం మానింది కాసేపు. అంతకంటె అతనేమీ మాట్లాడలేదు. అతను మాట్లాడేదాకా నిల్చునే వోపిక ఆమెకు లేదు. ఆమె నిర్లక్ష్యంగా, అతనివైపైనా చూడకుండా సాగిపోయింది!



పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు-17



రాత్రులందు చదవండి
2 పుస్తకముల సెట్టు రు 2-50
కొక్కోక శాస్త్రము 84 ఆసనములు
(చిత్ర పటములతో) సుహాగ్ రాత్
ఒక్కొక్క పుస్తకం రు. 1—50
పోస్టేజి ప్యాకింగు అదనం.
ARAHANT BOOK DEPOT.,
26, ALIGARH (U.P.)

సలహా
కోల్పోయిన ఆనందం, బలం, శక్తిని తిరిగి యిచ్చేందుకు ఆహ్లాదకరమైనది. నరాల బలంకు పైపూతకు వాడే తైలం. 1 సీసా రు 11-50 స్పెషల్ రకం అర్జంటు గుణంకు రు. 27/-. ఏడ్రెస్సు పంపుతూ జవాబుకు కవరు పంపాలి.
డాకర్ రత్నం సన్స్,
Sex Specialists (Estd 1904)
అజంపురామార్కెట్ వద్ద, మలకపేట బిల్డింగ్స్
హైదరాబాద్-36 (ఆంధ్రప్రదేశ్)

అతనిలోని మనిషి

ఉదయం పది గంటలకే సుధాకర్ వచ్చినా కల్యాణికి మాట్లాడేందుకు వీలు కలుగలేదు. సాయంత్రం ఐదు గంటలదాకా రవితోనే యేవేవో మాట్లాడుతూ ఉన్నాడు. "అన్నయ్యతో యేమి మాట్లాడుతున్నాడా? తమ ప్రేమ, విషయం చెప్తాడో? మీ చెల్లెల్ని నా కిచ్చి వివాహం చేస్తావా! అని అడుగుతాడా? ఏమో. అతను కనపడితేనేగాని తెలియదు" ఇలాటి ఆలోచనలతోనే ఆవేళ దాకా గడిపింది. ఐదు గంటల సమయమప్పుడు రవి గదినించి వస్తున్నాడు. కల్యాణి వరండాలో గులాబి పొద వెంబడే నిల్చుని ఉంది. "సుధాకర్ వస్తున్నాడు. ఇటే వస్తున్నాడు. ఇప్పుడు తన దగ్గరికే వస్తాడు. అన్నయ్యా నిర్ణయ మేదో చెప్తాడు!" ఏదో కలవరంతో సతమతమవుతుంది కల్యాణి మనసు.

ఉత్తరాల ద్వారా హృదయాలు చదువుకున్నారు. పరస్పరం త్వరగా దగ్గర కావాలనుకున్నారు. ఆ క్షణం దాకా ఆలస్యం భరించలేకపోయారు. తీరా, దేహాలు దగ్గర కాబోతున్నాయి. మనోవీణ మూగపోయింది! తనువులో యేదో వణుకు ప్రారంభమయింది. కల్యాణి వెనకనించి వచ్చే సుధాకర్‌వైపు తిరగ సాహసించలేకపోయింది! 'అతను తనకు దగ్గరగా వచ్చి ఉంటా డీపాటికి. తన వెనక నిల్చి తననే గుచ్చి గుచ్చి చూస్తుంటా'డని పించిం దామెకు.

ఆమె ప్రత్యణువు ఏదో వింతైన పులకింతతో గగుర్పొడిచింది! ప్రేమ తలపులలోని పులకింతలతో ఎన్నెన్నో మాట్లాడాలనుకున్నా హృదయానికి అప్పుడు మాటలే దొరకలేదు. పైగా శరీరాలు దూరమైతే బాగుణ్ను అని గూడా అన్పిస్తుందంటే ఆశ్చర్యమే మరి! అయినా అడుగు కదల లేదు! ఏమిటీ వింత అవస్థ!
ఎంతసేపలాబొమ్మలా నిలబడటం? ఎంతకూ పలకరించడేం? విలంబనాన్ని సహించలేకపోయిందామె. ఎలాగో ఓపికచేసి, వూపిరి బిగబట్టి, ఓరగా వెనుదిరిగి చూచింది! ఆమె ఆశ్చర్యాని కంతులేకపోయింది!!!

తనుబేలైనా అతను పురుషుడు. ఏవో మాటలతో చనువుగా దరికి చేరతాడనీ, దగ్గరకు తీసుకుంటాడనీ వూహించిందామె.

కాని సుధాకర్ అక్కడలేడు!!

'ఎక్కడికిపోయాడు? ఎందుకుపోయాడు? తనక్కడున్నట్టు అతనికి తెలియదా? అదెలా! తనని చూస్తూనేగా వస్తున్నాడు. పైగా అడ్డమేముంది యిద్దరిమధ్య. మరి, తనను చూచి కూడా పల్కరించకుండా ఎందుకు పోయాడు? అంత పిరికివాడా? కాదు. కానే కాదు. సర్వ లక్షణ సమన్వితుడైన పురుషుడతడు!'

"బహుశా, ఎవరైనావస్తుంటే యిది సమయంకాదని వెళ్ళిపోయిఉంటాడు" అని సరిపెట్టుకుంది కల్యాణి.

ఇంతలో ఆ రెండో అయన యిటే వస్తుంటే త్వరత్వరగా వెళ్ళిపోయింది తన గదిలోనికి.

"తన పరిస్థితి యిలా అయిందేం? ఎంతసేపు నిలబడిం దక్కడ తను? సుధాకర్ ఉనికిని గ్రహించింది. అదే తనను మంత్రించింది! ఇక కదలలేకపోయింది! అయినా సుధాకర్ ఎందుకు పల్కరించలేదు? తనపై కోపమా? తనంత పొరపాటేమి చేసింది? అతను తన యింటికి వచ్చాడు. ముందుగా పల్కరించవలసిన ధర్మం తనది. కాగా, ఉదయం చూసీ, మౌనం సహించింది. ఇప్పటివరకూ ఒక్కమాటైనా మాట్లాడలేదు. ఇప్పుడు ఎదురయినా పెడమొగమైంది. అతనేమనుకున్నాడో? కనీసం ఎప్పుడొచ్చారు? అనైనా అడగాల్సింది. అయినా వాగ్వాణి కల్యాణి అని స్నేహితుల చేత పిలువబడే తను మూగదయిందేం ఉదయంనించీ.

'ఏమైనా వెంటనే ఆయున్ను కలుసుకుని పల్కరించాలి' అని నిర్ణయించుకుం దామె. భోజనాలయిన తర్వాత పది గంటలకల్లా ఎవరి గదుల్లోవారు చేరారు. కల్యాణికి ఒకటే తొందర. ఎప్పుడెప్పుడు సుధాకర్‌వద్దకు పోనా? అని. వెంటనే ఏమనిపోనా? ఎలాపోనా? అనే సంకోచం.

ఆఖరికి ఎదురుతిరిగే ఎడదను అదిమిపట్టి అతని గదిలో ప్రవేశించింది. లైటు వెలుగుతూనేఉంది. అతను నిద్రపోతున్నాడు! అప్పుడే నిద్ర ఎలా పట్టిందా అనుకుంది. తనివితీర అతని అందాన్ని, ముఖ వర్చస్సులోని నిశ్చలతను చూచింది. అలా అతని మనోహరమైనసుందరమూర్తిని చూస్తుంటే, ఆమెలోని వణుకు, బిడియాలు తగ్గాయి. జన్మ జన్మల ఆత్మీయతా భావమేదో ఆమెలో ఏదో చనువును, తెగువను కలుగజేశాయి. కావాలని గాజుల చేతిని కదిలించింది. అంతమాత్రాన్నే అతను ఉలిక్కిపడిలేచాడు. అతనివైపే చూస్తూ నిలిచింది కల్యాణి. అతనూ ఆమెవైపు చూశాడు.

వెంటనే ప్రక్కమీదనుంచి లేచాడు. ఆమెను పలకరించలేదు. ఆమెవైపే బెరుకు బెరుకుగా చూస్తూ, వాకిలివద్ద నిల్చిన ఆమెను తొలగిస్తున్నా చెప్పకుండా ఒదిగి ఒదిగి బైటికి వెళిపోయాడు, ఆమె యేదో మాట్లాడాలనుకునేలోపునే.

ఆ సంఘటన తాలూకు సంభ్రమాన్నించి తేరుకునేలోపునే ప్రక్కగదిలోంచి సుధాకర్ స్నేహితుడు లేచివచ్చాడు. —

'అరే! మీరేనా!! ఏమిటో అనుకున్నాను. ఏమి జరిగింది?' అన్నాడు.

తోడిపిల్లలచేత దెబ్బలుతిని తండ్రితోనో తల్లితోనో మొర పెట్టేముందు వారిని పిట్టాటకుపంపి, వారివెనకవచ్చే పసిబాలునిలా అతని వెనకేవచ్చి నిల్చున్నాడు సుధాకర్. అంతలో రవి కూడా వచ్చాడు.

'ఏరా, సుధా. ఏమిటి విషయ'మంటూ.

"ఆ. ఏమీలేదు. మన కుమార్ వణుకుతూ వచ్చాడు నా గదిలోనికి. ఎప్పుడూ నన్ను వదలినవాడుకాదుగా. ఒంటరిగా భయపడి ఉంటాడని నా ప్రక్క చోటిచ్చి పడుకోమన్నాను. పడుకోకుండానే యీ గదివైపు సైగచేసి చూపించాడు. ఏమిటో జరిగి ఉంటుందని వచ్చి చూస్తే కల్యాణి ఉందిక్కడ" అన్నాడు సుధాకర్.

'సుధాకర్!—కుమార్!!' ఎవరు సుధాకర్? ఎవరు కుమార్? ఏమిటీ విపరీతం?

"ఇన్నాళ్ళ తను హృదయాధిదేవుడైన సుందరమూర్తి సుధాకర్ కాదా? ఇతడా సుధాకర" కల్యాణి తల తిరిగింది.

"చెల్లాయ్. వాడిగదిలో కెందుకొచ్చావ్? మాట్లాడలేదు. అంతకంటె పిరికివాడు. ఏరా కుమార్! భయపడ్డావా? మన కల్యాణేగా అతనివీపు తట్టుతూ రవి అనే మాట." ఆమెకు వినిపించాయి.

కల్యాణి యేమీ మాట్లాడలేదు. యే జవాబూ చెప్పలేదు. ఎవరివైపూ కన్నెత్తయినా చూడలేదు. బిరబిరా తన గదిలోనికి నడచిపోయింది.

ఆమెకు లోకమంతా గిర్రున తిరుగుతున్నట్లయింది. ఎంతో ఎత్తున నిర్మించుకున్న ఆశాహర్మ్యాలు ఒక్కసారిగా పాతాళానికి క్రుంగి, భంగపడిన ఆమె హృదయం దిగజారి విలవిల్లాడింది. తన మనసు హరించిన సుందరమూర్తి జడుడు! మూగవాడు!! పిరికివాడు!!!

తను అసహ్యించుకున్న వ్యక్తి ప్రణయ భావాలతో నూతన భాషనే సృష్టించగల మేధామూర్తి సుధాకర్!!

ఎలా సంభవమైనా యీ దుర్ఘటనకు తను తట్టుకోలేదు. ఆమె ఎటో శూన్యంలోకి చూస్తూ ఉండిపోయింది కాసేపు. ఆఖరికి ఆమెలో చెలరేగే ఆందోళనా ఉధృతంలో ఏమిటో నిర్ణయించుకుంది.

"అన్నయ్యా.

నేనెందుకీ పని చేస్తున్నానో నాకే తెలియదు. దానికి సరైన హేతువును విశదం చేసేంత ఆలోచనా శక్తి లేదిప్పుడు నాలో. కాని చేయక తప్పదు. ఎవ్వరూ చూడని యే దూర తీరాలకో చేరాలనుకున్నాను. చిన్నప్పుడే తల్లిని తండ్రిని పోగొట్టుకున్న దురదృష్టవతిని నేను. అయినా తల్లీ, తండ్రీ అన్నీ నీవై పెంచావు. నా సుఖం చూడాలని ఆశించావు. దురదృష్టవతిని నేను. నీ అనుమతి లేకుండానే యీపని చేస్తున్నాను. ఉన్నాడనుకుని లేని వ్యక్తిని వెదుక్కుంటూ వేరే లోకానికే ప్రయాణమౌతున్నాను. నన్ను క్షమించనయ్యా.

నీ అభాగ్యపు చెల్లెలు
కల్యాణి."

ఆ కాగితాన్నక్కడే టేబిలుపై నుంచి, లేచి అన్నయ్య మందులుంచే గదిలోనించి ఒక సీసా తెచ్చి దానిలోనున్న దేదో నోట్లో వేసుకోబోయే సమయంలో సీసా ఆమె చేతుల్లోంచి విడివడి అల్లంత దూరాన పడింది.

అతను! తనవాడుకాని సుధాకర్ నిశ్చలంగా నిలబడి ఉన్నాడు!

ఆమె వ్రాసిన కాగితం అతని చేతులో ఉంది.

"విషం తిని చనిపోవాలనుకున్నావా, కల్యాణీ" అన్నాడతను ఆమె కళ్ళలోనికే సూటిగా చూస్తూ. ఆమె యేమీ పలుకలేదు. తలవంచుకుంది. "ఎందుకీ పని చేయ నిశ్చయించుకున్నావు?"

ఈసారీ ఆమె మౌనమే సమాధానమైంది.

"సరే. కల్యాణి. నేను చెప్తాను. నీవెందుకు ప్రాణత్యాగం చేయాలనుకున్నావో! ఆశాభంగం తీవ్రత యిది. ఆనాడు నువ్వు చూచినది, ప్రేమించినది కుమార్ని. అంటే కేవలం నీ కన్నుల్లోనింపి, నిన్నాకర్షించిన అతని చక్కని బాహ్యాకృతిని మాత్రమే. అలాగే నానుంచి వచ్చిన ఉత్తరాలు నిన్ను నాతో ఒకవిధంగా బలంగానే బంధించాయి. కాని, యీనాడు అసలు నిజమేమిటో తెలిసింది. నీవు వలచిన అందం అతనిలో లేక అతన్ని ప్రేమించలేకపోయావు. ఇక నాతో ఉత్తరాల ద్వారా ఏర్పడిన ఈ అనుబంధాన్ని త్రెంచుకోవడానికి ప్రాణత్యాగమే ఏకైకమార్గంగా తోచింది నీకు.

ఇంత అనర్థానికి కారణం ఆనాడు పెండ్లిలో మమ్మల్నిద్దర్నీ ఒకరి వెంబడి ఒకరుండగా సావిత్రి మాట్లాడ్డం చూచావు. సావిత్రిని అడిగావు అత నెవరని? కుమార్ని ఉద్దేశ్యంలో పెట్టుకుని. సావిత్రికి తెలును కుమార్ సంగతి. పైగా చిన్నప్పట్నించి



అతనిలోని మనిషి

ఆమెనాలోని వ్యక్తినే చూచింది. అందుకే నన్ను గురించే అడిగావేమోనని అపోహ పడింది. కనీసం కుమార్ విషయం నీకు తెలియదని సావిత్రికి తెలిసినా యీ అనర్థం జరక్కపోయి ఉండేది. మాపినతల్లి కుమారుడు కుమార్. చిన్నప్పట్నించి యిలాగే ఉండేవాడు. ఎక్కడున్నా నన్ను వదలి ఉండలేడు. జరిగిందేదో జరిగింది. అయినా పర్వాలేదు. మనకు హృదయాలున్నాయి. స్వేచ్ఛగా మాట్లాడుకోగలం యిప్పుడు.

కల్యాణీ, జీవితం చాల విశాలమైంది. ఎన్నో విచిత్రాల్ని, విషాదాల్ని ఎదుర్కోవాలి. ప్రతి విషయాన్ని సీరియస్‌గా తీసుకోవడం, కించపడి నిస్పృహ చెందటం అంత మంచిదికాదు. ఒక చిన్న సంఘటన జరిగింది. ఆ జరిగిన సంఘటనా లేశానికి యింత విలువైన జీవితాన్ని బలి తీసుకునే శక్తిని కల్పించవచ్చా? లోకంలో హృదయాన్ని చూసే హృదయం యింతగా బాధపడుతుంది. నా గురించేకదా నీవు భయపడ్డావు. కనీసం నా హృదయ రీత్యైనా నీ కర్థమయి ఉంటుందనుకుంటాను. ఇప్పుడుచెప్తాను, మరలా 'నువ్వు తీరని కామితాలతో నూరేళ్లు జీవించాలి హాయిగా' అదే నా హృదయ గత వాంఛ. నాలో నీపట్ల ఉన్న అనురాగంలో గల అర్థం."

"మీలో నేనే ఆశలు రేపాను. ఇప్పుడు మీ జీవితంలో తీరని దుఃఖాన్ని కలుగజేశాను. రమ్మని యింటికి పిలిచి అవమానించాను" అంది కల్యాణి తలవంచుకుని.

"ఆశ—నిరాశ, కష్టం—సుఖం, చీకటి—వెలుగులు అతి సహజాలు, అత్యంతసామీప్యాలూ మానవ జీవితానికి అనే విషయం నాకు యిలాంటి సమయాల్లో జ్ఞప్తికి వస్తుంది. కల్యాణీ! లోకంలో తనదికాని దానికోసం కారాని దానికోసం మానవుడు విచారించరాదు. కొన్ని దినాలు నాలోని ఆనందం నిదురలేచి ఎదురులేని విధంగా స్వైర విహారం చేసింది. కేవలం ఆ భావానికే తగిలింది, ఏ దెబ్బయినా తగిలితే."

"మీకు నిజంగా యే బాధా లేదా?" అమాయకంగానే అడిగింది కల్యాణి.

"నిజం చెప్పమంటావా కల్యాణీ! ఎన్ని భావనా లోకాలలో ఎంతకాలం విహరించినా యే విధమైన నష్టము ఉండదు. కాని, ఊరకలు వేసే హృదయానికి లక్ష్యంగా ఒక సజీవ మూర్తి నిల్చి, ఆ మూర్తినే తనదిగా ఎంచి, ఆశలు పెంచి, అనురాగాన్నాశించే హృదయానికి, అది విఫలమైననాడు కలిగే వేదన తక్కువైనదేమీకాదు. ఎంత నిగ్రహమున్నా తడబాట్లు తప్పవు. హృదయమున్న మానవునికెవనికైనా. అయినా యీ లోకంలో ఒక్క ఆనందమేకాదు. విషాదం. కాఠిన్యం కూడా ఉన్నాయని తెలుసు నాకు, కాని, కల్యాణి, సామాన్య వ్యక్తిగా యెన్ని అవమానాల్నయినా సహించగలను నేను. కాని నాలోని వ్యక్తి విశిష్టమూర్తి, కళా తపస్వి. అందరికంటె అధికుడు. ఏ లోపమూలేని ఆ వ్యక్తికి కళంకాన్ని, అపజయాన్ని కలుగజేయలేను. నాలోని ఆ సౌందర్యమూర్తికి నా శాయ శక్తులా జయాన్నే లభింపజేస్తాను. ఆ వ్యక్తే మీకు నా ఉత్తరాల్లో కనిపించాడు కొంతవరకూ. మీ ప్రేమను కోరాడు. ఆ వ్యక్తి. అదే నన్ను బాధించేది" అని కాసేపాగి కల్యాణినే పరిశీలిస్తూ "కల్యాణీ, కనీసం ఆ వ్యక్తికోసమైనా నన్ను ప్రేమించలేవా?" అన్నాడు ఆశానేత్రాలతో.

"క్షమించండి. అడిగారు గాబట్టి నిజమే చెప్తాను. మీరంటే నా కెంతో గౌరవం, అభిమానం ఉన్నాయి. మీరు నా హృదయంలో మరపురాని మనిషిగా, జీవితాంతం నిలిచిపోతారు. కాని ఎందుకో మిమ్మల్ని ఆ దృష్టిలో చూడలేకపోతున్నాను"

"చూచావా కల్యాణీ. మీనుంచి యిలాంటి జవాబేదో వస్తుందని తెలుసు. కాని నాలోని ఆశాలేశాన్ని చంపుకోలేకపోయాను. అందుకే నేమో మానవు డెప్పుడూ సంపూర్ణుడు కాలేడు. కేవలం ఆశాజీవియైన మానవుడు తనలో కొంత స్వార్థాన్ని మిగుల్చుకోక తప్పదు, తన జీవితాన్నానందమయం చేసుకునేందుకు. ఆ స్వార్థ లేశమే నన్నింత వరకూ ఆశా పరిధుల్లో త్రిప్పింది. నాకు పూర్ణమూర్తిత్వముందనే భ్రమ, గర్వాన్ని కొరతలేని తృప్తిని కల్గించిందిన్నాళ్లూ. కాని యీనా సంఘటన నాలో యేదో లోపముందనే కఠిన సత్యాన్ని ఋజువు చేసింది. తెలుసుకున్న తర్వాత కూడా నాలోని ఆ లోపం ఎవ్వరికి ఆటంకం కారాదు. ఆ నా నిర్ణయంలో నా జీవితం ఎడారి అయినా ఫర్వాలేదు."

"మీరు కావాలని బలవంతం చేసి ఉన్నా, నేను వ్రాసిన ఉత్తరాలు అన్నయ్యకు చూపి నన్నుకోరినా తప్పక మిమ్మల్ని వివాహం చేసుకోవలసి వచ్చేదే. కాని మీరు త్యాగమూర్తులు. స్వార్థ ప్రధానమైన యీ లోకంలో మీరు దైవ స్వరూపులు" అంది కల్యాణి.

నిజం చెప్పావు కల్యాణీ. అందుకే నన్నెవరూ అందుకోలేరు కూడా. అయినా కొన్ని పరిస్థితులు— నీవు మామూలు మనిషివే— అనే పరిస్థితులు, తమ ప్రభావాన్నెక్కువ చూపుతుంటాయి నామీద. అయినా ఫర్వాలేదు. ఎడారిలోనించి వీచే గాలిలోనూ యే మూలో తేమ ఉండకపోతుందా?"

కల్యాణి దుఃఖోద్వేగం అణచుకుంటూ అంది: "సుధాకర్‌గారూ నేను కఠినురాల్ని. మిమ్మల్ని నిరాదరణచేసి మీ అమృత హృదయాన్ని బాధించాను."

సుధాకర్ విరక్తిగా నవ్వాడు. "నా దయనీయస్థితికి జాలిపడుతున్నావా? దిగజారే నన్నోదారుస్తున్నావా? వద్దు కల్యాణి! అసలెందుకు నా పై జాలి. నేను సౌందర్యహీనుణ్ణనేగా. అహహ! కాదు. కానేకాదు. నేను చాల అందమైనవాణ్ణి. నాలోని ప్రత్యణువ



ఫోన్. 243
శారదా (REGD) ఆభరణములు
బంగారు కవరింగ్ చేయబడినవి
5 సం॥ గ్యారంటీ
No. 638.
No. 785
శారదా గోల్డ్ కవరింగ్ వర్క్స్
చిలకలపూడి P.O. మచిలీపట్నం 2

మంచి ట్రాన్సిస్టర్ కావాలా?
మూర్తి & కో.,
లో చూడండి! ఫోన్: 369
బిసెంటురోడ్డు * విజయవాడ—2
బ్రాంచి: హైదరాబాద్
అందరూ జపాన్ సాంకేతిక
సహాయంతో తయారైన
"శానో" "SANYO"
కొంటున్నారు. మీరూ కొనండి.

నమ్మకముతో వాడతగినది
krishnaveni Ink
45 సం॥లుగ ఖ్యాతినొందినది
వ్యాపార వివరాలకు, డిస్ట్రిబ్యూషన్ రైట్సుకు
నేషనల్ ప్రొడక్ట్సు సిండికేట్.
292, టి. హెచ్. రోడ్. మద్రాసు-21.
Swastik

ఎలక్ట్రిక్ & రేడియో గైడ్
ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్, రేడియోరిపేరింగ్ మెకానిజం, అసెంబ్లింగ్, ఎలెక్ట్రికల్ సూపర్‌వైజరీ, వైరింగ్ మొ॥ కోర్సులు నేర్చుకొనండి. రు 50కి ట్రాన్‌సిస్టర్ తయారుచేయ నేర్చుకొని యెలెక్ట్రికల్ వర్క్‌షాపు ప్రారంభించండి. (800 పటములు) రు 12-50. వి. పి. పోస్టేజి రు 2/.
350 చిన్న పరిశ్రమల గైడ్
పెన్సిలు, ప్లాస్టిక్‌సామగ్రి, సోపులు, ఫౌన్‌టెన్ పెన్స్, హెండ్‌లూం వగైరా తయారించు 350 చిన్న పరిశ్రమలు ప్రారంభించండి. సాంకేతిక, రహస్యవివరాలు, ప్రభుత్వసహాయం, ఋణం పొందు మార్గములు యిందు గలవు. రు. 12-50 వి. పి. పోస్టేజి రు. 2-25.
Sulekha Book Depot (S), Aligarh.

అతనిలోని మనిషి

లోను ప్రత్యేక సోయగముంది. నా ప్రతి కదలికలోనూ ప్రత్యేక చెలువం చెలువారుతుంది. నా పల్కులలో సుధాధారలు జాలువారుతాయి. పోతే, ఎవరులేరే తోడూ, నీడా! ఒంటరిగా జీవితాంతం ఎలా ఉండగలడో పాపం! అనేసానుభూతా? నేను ఎవరూ ఎరుగనైనా లేని దివ్యాంగనలతో సాంగత్యం చేయగలను. బ్రహ్మసృష్టిని మించిన కళావైదుగ్ధ్యంతో ఎందరో సర్వాంగసుందరులను సృష్టించగలను. వారితో మృదు మధురమైన భాషతో ప్రణయ భాషణ చేయగలను.

ఇక నీ హృదయం గాయపడిందిగదా, నీ బ్రతుకు ఎడారి తుల్యమేకదా అంటావా? గాయపడి తీయగా స్పందించలేకపోవచ్చు. బాధగానైనా మూల్గుతుందిగా. హృదయం ఎడారి అయినా నందనమయినా, అమృత సరసి అయినా దానిలో ఉద్భవించే భావాలకు శబ్దరూపముంటుంది. నగ్నజీవిని వలచి దరిద్ర ప్రణయం కోరే ఆర్థికామిని యింకా పరువపు దశలోనే ఉంది! తెరుచుకోని మానవ హృదయ కవాటాల దరినిల్చిన ధర్మం పరగళ్ళ తిరుగుతూ జాలిగా చూస్తూ ఉంది. విజ్ఞానం వక్రాకృతిని దాల్చి పచ్చని ప్రకృతిని వికృతంచేయ ప్రయత్నిస్తుంది. పగటికే తిమిరపు పూతను పూసి నింగిన అశాంతి మేఘాలు దట్టంగా ముసురుతున్నాయి! ఎప్పటినించో నిర్విరామంగా పయనించే కాలం ఒక్క క్షణమైనా ఎక్కడా నిలువకుండా ఉడగని జవ సత్వాలతో ముందుకు సాగుతూనే ఉంది. నా హృదయంతో స్పందన చలనాలున్నాయి. వెన్నెల అమావాస్యల కనుగుణంగా ఆర్ద్రమయిన హృదయంలో జలదరించేందుకు కళ్ళనిండా నీరుంది. నా హృద్వనిలో విరిసిన సాహిత్య పారిజాతులు యేనాటికీ వాడవు. సౌరభాలు వీడవు. ఇవి చాలు నా జీవితాన్నంతా సంపూర్ణంగా ఆక్రమించి ఆశలు దోసేందుకు. నేను కేవలం అశోపహతుణ్ణిమాత్రమే. నిరాశాజీవినికాను."

అతని మూర్తి ఉత్తేజితమయింది. అతని కనులలో వింత కాంతి వెలిగింది. ముఖంలో నవ్యమైన చైతన్యం వెల్లివిరుస్తుంది. ఎటో ఏ శూన్యంలోకో చూచే అతని గంభీరమూర్తిని చూచిన ఆమె భయపడింది. కాసేపటికి మామూలు స్థితికి వచ్చిన సుధాకర్ ఆమెవైపు అమృతంవర్షించే కళ్ళతో చూస్తూ, "నేనేదేదోఅన్నాను. అది కేవలం నాలోపొంగిన ఆవేశ తీవ్రత మాత్రమే. అంతేకాని ఎవరైనా వినాలని అన్నమాటలు కావవి. ప్రేమ యెప్పుడూ ఆనందాన్నే యివ్వాలి. త్యాగఫలితలేశాన్నయినా అది సహించదు. నాపై నీకు అంతులేని అభిమానముంది గదూ? అభిమానం వేరు. ఆనందం వేరు. నీ ఆనందమే, సుఖమే కోరుతున్నాను నేను. నాపై ఉందన్నావే ఆ అనురాగమే, గౌరవమే చాలు నాకు. రేపు మీ అన్నయ్య అడగవచ్చు నీ వివాహ విషయం. నువ్వు నిర్భయంగా నీ మనసులోని మాట చెప్పు. నేనూ చెప్తానులే. చాలా ప్రొద్దుపోయింది. ఇక నేను పోతాను" అన్నాడు పోబోతూ సుధాకర్.

సజలనేత్రాలతో అతన్నే చూస్తూ అంది కల్యాణి. "పోవద్దని వారించలేనుగాని, పవిత్ర భావంతో నా హృదయం కార్చే కన్నీటితో మీ పాద పద్మాల్ని కడగగలను. ఏదీ ఆ అవకాశం కలుగ జేయండి. అప్పుడే నన్ను క్షమించినట్లుగా భావిస్తాను" అతని పాదాలకు నమస్కరించింది కల్యాణి. ఆమె కన్నుల వెంట జారిన కొన్ని కన్నీటి బొట్లు అతని పాదాలపై బడ్డాయి.

ఆమెను లేవనెత్తి, చిరునవ్వుతో ఆమె కళ్ళలో చూస్తూ, "ఏడుస్తున్నావా కల్యాణీ" అన్నాడు.

"మీరు నన్నెందుకు బ్రతికించారు" అంది వెక్కుతూ కల్యాణి.

"సుఖంగా జీవించేందుకు. అన్ని విధాల నీ కనుగుణమైన భర్త లభించాలి నీకు. తిరిగి తీరిన కామితాలతో నూరేళ్ళు జీవించాలి. ఇది నా కోర్కె. నా ఆశీర్వాదం. కనీసం నా యీ ఆశీర్వాదానికన్నా విలువ యిస్తేనే నాకు సంతృప్తి" అంటూ కారబోయే ఒక కన్నీటి బొట్టును తుడిచి చిరునవ్వుతో ఆమెను కాసేపు చూచి, వీడ్కొని వెనుదిరిగాడు సుధాకర్.

"ఎక్కడికి పోతున్నారు?" ఎందుకడిగిందో ఆమెకీ తెలియదు.

"ఇంతవరకూ నోటివెంట నిరాటంకంగా వెలువడ్డ మాటలవలె క్షణ క్షణం నేనున్నానని హెచ్చరిస్తూ స్పందించే హృదయాన్ని తేలిక" చేయగల చోటేదైనా ఉంటే అక్కడికి. అన్నాడు సుధాకర్.

కల్యాణి యింకేమీ మాట్లాడలేదు.

సుధాకర్ మౌనంగా ఆ చోటు విడిచి పెట్టాడు.